# తెలంగాణలో గ్రామాల అభివృద్ధి భేష్..

- రాష్ట్రీయ గ్రామ స్వరాజ్ అభియాన్ జాతీయ సలహాదారు హిమాన్షుమిశ్రా
- కడ్తాల్‌లో అభివృద్ధి పనుల పరిశీలన
- సర్పంచ్ లక్ష్మీనర్సింహారెడ్డికి కితాబు

కడ్తాల్, అక్టోబర్ 3 : తెలంగాణలోని గ్రామాల్లో చేపట్టిన అభివృద్ధి పనులు భేష్‌గా ఉన్నాయని రాష్ట్రీయ గ్రామ స్వరాజ్ అభియాన్ జాతీయ సలహాదారుడు హిమాన్షుమిశ్రా అన్నారు. మంగళవారం రంగారెడ్డి జిల్లా కడ్తాల్ గ్రామాన్ని డివిజన్ పంచాయతీ అధికారి అమృత, సర్పంచ్ లక్ష్మీనర్సింహారెడ్డితో కలిసి ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా గ్రామంలో చేపట్టిన రైతు వేదిక, పల్లె ప్రకృతి వనం, వైకుంఠధామం, డంపింగ్‌యార్డు, సీసీ రోడ్లు, అండర్‌గ్రౌండ్ డ్రైనేజీలు, పారిశుధ్య నిర్వహణ తీరు, ప్రభుత్వ పాఠశాలలు, ఇంకుడు గుంతలు, మహిళా స్వయం సహాయక సంఘాల వారు నిర్వహిస్తున్న వ్యాపారాలను ఆయన పరిశీలించారు. అనంతరం గ్రామపంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ లక్ష్మీనర్సింహారెడ్డిని అడిగి పలు వివరాలను అడిగి తెలుసుకున్నారు. గ్రామపంచాయతీల అభివృద్ధికి తెలంగాణ ప్రభుత్వం సహకారం ఎలా ఉంది, నిధులు ఏ విధంగా కేటాయించడం జరుగుతుంది, గ్రామపంచాయతీలు సొంత నిధుల సమీకరణ ఎలా చేస్తారు.. తదితర విషయాలపై ఆయన ఆరా తీశారు.


కడ్తాల్‌లో పల్లె ప్రకృతి వనాన్ని పరిశీలిస్తున్న హిమాన్షుమిశ్రా

## గ్రామాల అభివృద్ధిపై ప్రత్యేక శ్రద్ధ

ఇతర రాష్ట్రాలతో పోలిస్తే అభివృద్ధిలో తెలంగాణలోని గ్రామాలు ముందు వరుసలో ఉన్నాయని మిశ్రా తెలిపారు. గ్రామపంచాయతీల అభివృద్ధికి తెలంగాణ ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ కనబరిచి అభివృద్ధికి పెద్దఎత్తున నిధులు కేటాయించడం అభినందనీయమన్నారు. గ్రామ పంచాయతీ అభివృద్ధి ప్రణాళిక (జీపీడీపీ), స్థిరమైన అభివృద్ధి లక్ష్యాల (ఎస్‌డీజీ) ఛేదనలో గ్రామపంచాయతీ తీరు ఆదర్శంగా ఉన్నదని కితాబునిచ్చారు. ప్రభుత్వం చేపట్టిన హరితహారం కార్యక్రమం తెలంగాణకు మణిహారంగా మారిందన్నారు. గ్రామంలో చేపట్టిన అభివృద్ధి పనులతోపాటు సర్పంచ్ లక్ష్మీనర్సింహారెడ్డి పనితీరును ఆయన ప్రశంసించారు. గ్రామపంచాయతీలో చేపట్టిన అభివృద్ధి పనుల వివరాలను సమగ్ర రూపకల్పన చేసి కేంద్ర పంచాయతీరాజ్ మంత్రిత్వ శాఖకు అందజేస్తానని ఆయన వివరించారు. కార్యక్రమంలో ఏఎంసీ డైరెక్టర్ లాయక్‌అలీ, వార్డు సభ్యులు భిక్షపతి, గణేశ్‌గౌడ్, నాయకులు అశోక్, రామచంద్రయ్య, పంచాయతీ కార్యదర్శి రాఘవేందర్, ఈజీఎస్ ఎఫ్‌ఏ వెంకటేశ్, మహిళా సంఘాల సభ్యులు సీసీ వసంత, వీవోఏలు వనిత, శైలజ పాల్గొన్నారు.

## 6 నుంచి ఫొటో ట్రేడ్ ఎక్స్ పో

మంచాల, అక్టోబర్ 3 : తెలంగాణ రాష్ట్ర ఫొటోఅండ్ వీడియో గ్రాఫర్ల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఈ నెల 6,7,8 తేదీల్లో నగరంలోని ఎల్‌బీనగర్‌లో ఫొటో ట్రేడ్ ఎక్స్ పో కార్యక్రమం జరుగనున్నది. సంబంధిత వాల్‌పోస్టర్‌ను మంగళవారం మండల ఫొటో గ్రాఫర్లు ఆవిష్కరించారు. కార్యక్రమంలో సంఘం జిల్లా కోశాధికారి ఏర్పుల మల్లేశ్, సభ్యులు పెద్దిరాజు, శేఖర్ గౌడ్, సతీశ్ యాదవ్, యాదగిరి, చిందం రఘుపతి, విష్ణువర్ధన్‌రెడ్డి, శ్రీనివాస్, నోముల మహేశ్, సురేశ్ తదితరులు పాల్గొన్నారు.


వాల్ పోస్టర్‌ను విడుదల చేస్తున్న ఫొటో గ్రాఫర్ల సంఘం నాయకులు

## ప్రియుడి ఆత్మహత్య.. యువతి బలవన్మరణం

కొండాపూర్, అక్టోబర్ 3 : ప్రేమ పెళ్లిని కుటుంబ సభ్యులు నిరాకరించడంతో ప్రియుడు ఆత్మహత్య చేసుకున్న విషయం తెలుసుకున్న యువతి బలవన్మరణానికి పాల్పడింది. ఈ ఘటన గచ్చిబౌలి పోలీసు స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసుల కథనం ప్రకారం.. జర్నలిస్ట్ కాలనీలో నివాసముండే బల్విందర్ సింగ్ కూతురు నేహా(19) నానక్‌రాంగూడలోని ఓ బేకరీలో సేల్స్ గర్ల్‌గా పని చేస్తున్నది. అక్కడే పని చేస్తున్న సల్మాన్ అనే యువకుడిని ప్రేమిస్తున్నానని, అతడితో పెండ్లికి ఒప్పుకోవాల్సిందిగా కోరింది. కుటుంబ సభ్యులు పెండ్లికి నిరాకరించడంతో సల్మాన్ తాను నివాసముండే బాలాపూర్ సమీపంలోని వెంకటాపురంలో ఆత్మహత్యకు పాల్పడ్డాడు. విషయం తెలుసుకున్న నేహా మంగళవారం ఉదయం ఇంట్లోని తన గదిలో సీలింగ్ ఫ్యాన్‌కు ఉరివేసుకుని బలవన్మరణానికి పాల్పడింది. నేహా సోదరి మేఘా ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## విదేశీ సీసాలు.. నాసిరకం మద్యం

### ముగ్గురిని అరెస్టు చేసిన ఎక్సైజ్ పోలీసులు

మాదాపూర్, అక్టోబర్ 3: ఈవెంట్‌లో దొరికిన విదేశీ ఖాళీ మద్యం సీసాల్లో చౌకగా లభించే స్థానిక మద్యం నింపి విక్రయిస్తున్న ముగ్గురిని శేరిలింగంపల్లి ఎక్సైజ్ శాఖ పోలీసులు మంగళవారం అరెస్టు చేసి, రిమాండ్‌కు తరలించారు. ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్ లక్ష్మణ్ గౌడ్ తెలిపిన వివరాల ప్రకారం.. విదేశీ మద్యం పేరుతో నకిలీ మద్యం విక్రయిస్తున్నట్లు సమాచారం వచ్చింది. దీంతో నిఘా పెట్టాం. ఒడిశాకు చెందిన ఎండీ ఆజాం (30) విదేశీ మద్యం బాటిళ్లను బైక్‌పై రవాణా చేస్తూ.. సరఫరా చేస్తున్నాడని తెలిసింది. దీంతో మాదాపూర్‌లోని మెట్రో పిల్లర్ నంబర్ 1724, మెడ్ ప్లస్ మెడికల్ షాప్ వద్ద అతడిని అదుపులోకి తీసుకొని విచారించినట్టు ఇన్‌స్పెక్టర్ తెలిపారు. విచారణలో అతడు మాదాపూర్ సమీపంలో ఉంటున్నట్టు చెప్పాడు. అతడి ఇంట్లో సోదాలు చేయగా 22 విదేశీ మద్యం బాటిళ్లు దొరికాయి. ఇదిలా ఉండగా.. తదుపరి విచారణలో సుశాంత్ మల్లిక్‌తో పాటు అతడి అసిస్టెంట్ సత్యసుందర్ వద్ద పెద్ద మొత్తంలో మద్యం సీసాలు ఉన్నట్లు విచారణలో తేలింది. దీంతో పోలీసులు సుషాంత్ మల్లిక్ (35)తో పాటు సత్యసుందర్ (32) ఇళ్లల్లో కూడా సోదాలు చేసి, 22 విదేశీ మద్యం సీసాలు, 294 ఖాళీ మద్యం సీసాలు, 500 ఖాళీ సీసా క్యాపులు, కవర్లు, లేబుల్స్ స్వాధీనం చేసుకున్నారు. అందులో 46 విదేశీ బాటిళ్లలో సాధారణ మద్యం నింపి.. విక్రయించేందుకు సిద్ధం చేశారు. 294 ఖాళీ బాటిళ్లను కూడా స్వాధీనం చేసుకున్నారు. ఈ దాడుల్లో డీటీఎఫ్ ఇన్‌స్పెక్టర్ డి. ప్రవీణ్ కుమార్, ఎక్సైజ్ శాఖ ఎస్‌హెచ్‌ఓ, ఇన్‌స్పెక్టర్ లక్ష్మణ్ గౌడ్, డీటీఎఫ్ ఎస్సై జి.శ్రీకాంత్ రెడ్డి, ఎన్.శ్రీనివాస్‌తో పాటు ఎస్సైలు శ్రీనివాస్, వీరబాబు సిబ్బంది యాదయ్య, ఫక్రుద్దీన్, గణేశ్ తదితరులు పాల్గొన్నారు.






### చెప్పుకోండి

1. భూమికి అత్యంత సమీపంలో ఉన్న గ్రహం ఏది?
2. 1857లో సిపాయిల తిరుగుబాటు ఎక్కడ ప్రారంభమైంది?
3. అక్షాంశాలు, రేఖాంశాల్లో ఏవి కాలాన్ని సూచిస్తాయి?

## దొంగ దొరికిండు

కథ

**ఒక** ఊళ్లో ఇద్దరు వ్యాపారులు ఉండేవాళ్లు. వారిలో రహీం నూనెలు అమ్మేవాడు. సలీం కిరాణా సరుకులు, కూరగాయలు అమ్మేవాడు. వీళ్లు మొదట్లో మంచి స్నేహితులు. పక్కపక్కనే పోటీపడి వ్యాపారం చేస్తుండటంతో.. ఇప్పుడు ఇద్దరికీ క్షణం పడటంలేదు. ఒకరు మరొకరిపై గుర్రుగా ఉంటున్నారు. ఒకసారి పెద్ద గొడవ అయింది. ఎవరికి వాళ్లే ఊళ్లో పెద్దమనిషి దగ్గర ఫిర్యాదు చేశారు. ''నేను నూనె అమ్ముకుంటుంటే.. ఈ సలీం వచ్చి నన్ను మాటల్లో పెట్టిండు. నేను ఇంట్లోకి పోయి వచ్చేసరికి.. నా గల్లపెట్టెలో పైసల మూటను మాయం చేసిండు. పైసాపైసా కూడపెట్టుకున్న సొమ్ము అది. దయచేసి నాకు న్యాయం చేయండి!'' అని రహీం పెద్దమనిషితో మొరపెట్టుకున్నాడు. అంతా విన్న తర్వాత పెద్దమనిషి.. ''ఇదంతా నిజమేనా!?'' అని సలీంను అడిగాడు. ''లేదు లేదు! ఆ పైసల ముల్లె నిజంగా నాదే!'' అన్నాడు సలీం. ఇద్దరి వాదనా విన్నాక పెద్దమనిషి ఒక పరీక్ష పెట్టాడు. ఓ పళ్లెంలో నీళ్లు తెప్పించి, మూట విప్పి పైసలన్నీ అందులో పోశాడు. కొద్దిసేపటి తర్వాత ఆ పెద్దమనిషి సలీంను దొంగగా నిర్ధారించాడు. ''అసలు దొంగ నువ్వే! నీకు రెండు వందల రూపాయల జరిమానా విధిస్తున్నా!'' అని చెప్పి, పైసల మూటను రహీంకు అప్పగించాడు. అప్పుడు లబోదిబో మంటూ..

''తప్పయింది. క్షమించండి!'' అని వేడుకున్నాడు సలీం. అయితే, సలీమే దొంగ అని పెద్దమనిషి ఎలా కనిపెట్టాడో అక్కడ ఉన్నవాళ్లకు అర్థం కాలేదు. అది గమనించిన పెద్దమనిషి.. ''ఈ పైసలను నూనె దుకాణం నడిపే రహీమే పైసాపైసా కూడబెట్టాడు. అందుకే, వీటిని పళ్లెంలోని నీళ్లలో పోయగానే.. పైసలకంటిన నూనె నీళ్ల మీద తేలింది!'' అని అసలు విషయం వివరించాడు.

• కోమటిరెడ్డి బుచ్చిరెడ్డి



### పెద్దల మాట

**ఇచ్చింది** మరిచిపోవడం, పుచ్చుకున్నది జ్ఞాపకం ఉంచుకోవడమే.. నిజమైన స్నేహం.

• మహాత్మా గాంధీ

### జవాబులు

చెప్పుకోండి : 1. బుధుడు, 2. మీరట్, 3. కాలమానం

ఆ పదమేంటి? : STAR



### పదసృష్టి

కింద ఇచ్చిన పదంలోని అక్షరాల సాయంతో ఎన్ని కొత్త పదాలను సృష్టించగలరో చూడండి.

Problem

Ex : Role



### టంగ్ ట్విస్టర్స్

Brisk brave brigadiers brandished broad bright blades, blunderbusses, and bludgeons balancing them badly.

### లిటిల్ హ్యాండ్స్

**డి. నితిన్,** కాట్రియాల






పిల్లలూ! మీరు గీసిన బొమ్మలు, రాసిన కథలు, జోక్స్ మాకు పంపండి. బాగుంటే ప్రచురిస్తాం.

మా చిరునామా: zindagi@ntnews.com

### ఆ పదమేంటి?



R T S A

ఇచ్చిన ఆధారాలను బట్టి సరైన పదాన్ని కనుక్కోండి.

### జతచేయండి

కింది బొమ్మలను వాటి సరైన నీడలతో జతచేయండి.

